# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం | 28 | జూన్ | 2025 | పేజీలు: 5





## మారుమూల గ్రామ ప్రజలకు వైద్య సేవలు




# ప్రజాపాలన కొనసాగుతోంది




- ఉమ్మడి ఆదిలాబాద్ రాజకీయ ముఖచిత్రం మారుతుంది
- అభివృద్ధి చెందేందుకు ఇక్కడ అన్ని అవకాశాలున్నాయి
- ఏదైనా పారదర్శకంగా చేయడ మే మా ప్రభుత్వ సిద్ధాంతం
- బీఆర్ఎస్ పాలనలో విధ్వంసం ఏక చత్రాధిపత్యం సాగింది
- కేంద్రం బీహార్, యూపీకి నిధు లు ఇచ్చినట్లు మనకెందుకు ఇవ్వడం లేదు...?
- తెలంగాణా ఎక్సైజ్ పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు



## అదిలాబాదులో ఎకో టూరిజం అభివృద్ధికి అవకాశాలు

మంత్రి జూపల్లి కృష్ణా రావు

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ లో ఎకో టూరిజం అభివృద్ధి చేయడానికి ఎక్కువ అవకాశం ఉందని జిల్లా ఇన్చా ర్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం మావల హరితవనంలో మంత్రి మొక్క లు నాటారు. అంతకుముందు టూరిజంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను వీక్షించా రు. టూరిజం అభివృద్ధికి నిధు లు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయ ల్ శంకర్, డీఎఫ్ఓ బాజీరావు తదితరులు ఉన్నారు.






## నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం

- ఇచ్చోడలో గత16 న ఇద్దరిపై కేసు నమోదు
- పరారీలో ఉన్న వ్యక్తి సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పట్టుకొని రిమాండ్
- అమాయక ప్రజలు రైతులే టా ర్గెట్ గా విత్తనాల అమ్ముతున్న వ్యక్తులు
- ఇచ్చోడ సీఐ బండారి రాజు

## సమస్యలుంటే వెంటనే తెలపండి

### ప్రజలకు మున్సిపల్ కమీషనర్ విన్నపం



ప్రజాజ్యోతి, జూన్ 27(చెన్నూరు): మున్సిపాలిటీలో ఎలాంటి సమస్యలు తలెత్తినా ప్రజలు వార్డు ఆఫీసరుకు లేదా నేరుగా కార్యాలయంలో సమాచారం అందించాలని చెన్నూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ శుక్రవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విన్నవించారు. 11వ వార్డులో నీటి సమస్య ఉన్నట్లుగా తమకు సమాచారం అందించకుండానే కొందరు వ్యక్తులు

..మిగతా 2లో

## సమస్యలుంటే వెంటనే తెలపండి

(మొదటి పేజీ తరువాయి... )

రాజకీయ లబ్ది కోసం మహిళలను మభ్యపెట్టి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టడం సమంజసం కాదని, 11వ వార్డుకు చెందిన కొందరు వ్యక్తులు తమకు సమాచారం ఇవ్వకుండానే మున్సిపాలిటీ ఆదీనంలో ఉన్న బోరు పైపులను తీసివేసిన కారణంగానే వార్డులో నీటి సమస్య తలెత్తిందని, పైపులు తొలగించి సమస్యకు కారకులైన వ్యక్తులపై స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశామని, మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి సమస్య తలెత్తినా నేరుగా సమాచారం అందిస్తే సత్వరమే సమస్యలు పరిష్కరిస్తామని, కావున పట్టణ ప్రజలు తమకు సహకరించి, మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ ప్రజలకు విన్నవించారు.

## ఎర్వచింతల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**ఖానాపూర్ జూన్ 27 (ప్రజాజ్యోతి):** ప్రజా ప్రభుత్వం నిరు పేదలకు కల్పిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు ఖానాపూర్ మండలంలోని ఎర్వచింతల్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మండ్లకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు బిక్కు నాయక్ కొడాలి నరేష్ అంబాజీ కలిరాం పంచాయతీ కార్యదర్శి అనుమంతు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఖానాపూర్‌లోనే ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి



**ఖానాపూర్ జూన్ 27 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్‌లోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని జేఏసీ తరఫున పర్యటనకు వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జెఎసి కన్వీనర్ నంది రామయ్య, ఆకుల శ్రీనివాస్ కొండాడి గంగారావు బిసి రాజన్న కాశి వేణి ప్రణయ్‌కుమార్ కొక్కుల ప్రదీప్ తోటసూమితులు ఉన్నారు.

## ఆధార్ కేంద్రం లేక సేవలకు దూరం



**బాసర జూన్ 27 (ప్రజాజ్యోతి):** బాసర మండలంలో ఆధార్ కేంద్రం లేక పోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని మండల తాసిల్దార్ పవన్ చంద్రకు వినతి పత్రాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోర్వ.శ్యామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు కొత్తగా ఆధార్‌కార్డు దరఖాస్తు చేయాలన్నా, కొత్త పెళ్లి చేసుకుని వచ్చినవారి చిరునామా మార్పుతో పాటు, ఆధార్‌కార్డులో తప్పొప్పుల సవరణకు నిజామాబాద్ జిల్లాలోని నవీపేట,ే ంంజర్ ఇతర మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని. తీరా అక్కడకి వెళ్లాక ఇంటర్నెట్, ఇతర సాంకేతిక సమస్యలతో పనులు జరగడం లేదని పేర్కొన్నారు, అక్కడి పట్టణ ప్రజలతో పాటు, ఇతర మండలాల ప్రజలు కూడా రావడంతో రద్దీ ఉండడంతో పాటు దూర ప్రయాణం వల్ల డబ్బులు వృధా అవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వీరి వెంట శ్రీనివాస్, నాగరాజు , వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కొన సాగుతోంది

- ఉమ్మడి ఆదిలాబాద్ రాజకీయ ముఖచిత్రం మారుతుంది
- అభివృద్ధి చెందేందుకు ఇక్కడ అన్ని అవకాశాలున్నాయి
- ఏదైనా పారదర్శకంగా చేయడ మే మా ప్రభుత్వ సిద్ధాంతం
- బీఆర్ఎస్ పాలనలో విధ్వంసం ఏక చత్రాధిపత్యం సాగింది
- కేంద్రం బీహార్, యూపీకి నిధు లు ఇచ్చినట్లు మనకెందుకు ఇవ్వడం లేదు...?
- ఎక్సైజ్ పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు




**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజా జ్యోతి):** గతంలో 22మంది సీఎంలు పా లించిన సమయంలో రాష్ట్ర అప్పు రూ. 75వేల కోట్లుఉంటే ఈ పదేళ్ల కాలంలో అప్పు ఏకం గా రూ.8లక్షల కోట్లకు చేరిందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబా ద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీని వాస రెడ్డి క్యాంపుకార్యాలయం ప్రజాసేవ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగా ల్లో నష్టపోయిందని పేర్కొన్నా రు. గత పదేళ్ల బీఆర్ఎస్ పా లనలో అభివృద్ధి కంటే అధికం గా విధ్వంసం జరిగిందని, మంత్రులకు కూడా ప్రగతి భవన్ గేట్లు తెరుచుకునేవి కావన్నా రు.అక్కడి వరకు వెళ్లి తిరిగి వచ్చే పరిస్థితి ఉండేదని అ న్నారు. గత ప్రభుత్వానిది కేవ లం గ్లోబెల్ ప్రచారం మాత్రమేన ని కొట్టి పారెశారు. బీజేపీ ప్రభు త్వం దేశంలో బీహార్, ఉత్తర్ ప్రదేశ్ కు నిధులు కేటాయించి నట్లు తెలంగాణకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇక్కడ ఆ పార్టీకి ఉన్న ఎనిమి ది మంది ఎంపీ లు, మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని మండి పడ్డారు. త మ ప్రభుత్వం పై మాట్లాడే నైతి క హక్కు బీజేపీ నాయకులకు లేదని హితవుపలికారు. గతం లో రైతులు నష్టపోతే కనీసం పరిహారం కూడా ఇవ్వలేదని, త మ ప్రభుత్వం ఎకరానికి రూ. 10వేల చొప్పున అందజేస్తోందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందులకు గురిచేస్తున్నా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నెల రూ. 600కోట్ల పై చిలుకు ఈఎంఐ లు చెల్లిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరో సా, సన్న బియ్యం తదితర పథకాలు అమలు చేస్తున్నా మని వివరించారు. ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తోంద ని, అవినీతి కి ఆస్కారం లేకుండా పాలన సాగిస్తున్నామని చెప్పారు. ప్రజల నుంచి వచ్చి న ఫిర్యాదు లను వెనువెంటనే పరిష్కరించాలని, ఆ దిశగా అ ధికారులకు ఆదేశాలు జారీ చే శామని గుర్తు చేశారు. ఉన్నతా ధికారుల పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలని స్పష్టం చేశా రు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, ఇక్కడ పర్యాటకంగానూ అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం లో నాది కూడా ఉండొచ్చని ఒక ప్రశ్నకు సమా ధానంగా చెప్పారు. ఈ సమా వేశం లో ఎమ్మెల్సీ దండే విఠ ల్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, కాంగ్రెస్ పార్టీ ఆది లాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి, శ్యామ్ నాయక్, దిగంబర్ రావు పాటిల్, గోక గ ణేష్ రెడ్డి, లోక ప్రవీణ్ రెడ్డి, గి మ్మ సంతోష్ రావు, కొండగం గాధర్, మునిగెల నర్సింగ్, క లాల శ్రీనివాస్, రామ్ కుమార్ బొల్లారపు బాబన్న, రఫీక్, శ్రా వణ్ నాయక్, రవి పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి స్మృతివనం పనులను పరిశీలించిన మంత్రి జూపల్లి

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజాజ్యోతి):** రెండు రోజులపాటు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పర్యటన నిమిత్తం వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద జరుగుతున్న స్మృతి వనం పనులను పరిశీలించారు. ముందుగా ఇంద్రవెల్లి అమర వీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్తూపం ఆవరణలో మొక్కలను జిల్లా ఇంచార్జి మం త్రి జూపల్లి కృష్ణారావు మొక్క లు నాటారు. ఇంద్రవెల్లిలో అ మ-రవీరుల స్తూపం వద్ద స్మృతి వనం ఏర్పాటు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి కోటి రూపాయ ల నిధులు మంజూరు చేసిన విషయం విధితమే. ఈ స్మృతి వనం పనులను మంత్రి పరిశీ లించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, ప్రజా ప్రతినిధు లు తదితరులు ఉన్నారు.



## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుల మత రాజకీయాలతో కాలయాపన

### సిపిఐ జిల్లా కార్యదర్శి సిర్రా దేవేందర్

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజా జ్యోతి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పక్కన పెట్టి కులు, మత రాజకీయాలతో కాలయా పన చేస్తున్నాయని సిపిఐజిల్లా కార్యదర్శి సిర్రా దేవేందర్ ఆరోపించారు. శుక్రవారం గుడి హ త్నూర్ మండల కార్యదర్శి ఎస్ కె ఉస్మాన్ అధ్యక్షతన సిపిఐ పార్టీ గుడిహత్నూర్ మండల 4వ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ఆదిలాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ ముఖ్యతిథిగా పాల్గొ ని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను పట్టిం చు కోకుండా కుల, మత రాజ కీయాలు చేస్తున్నాయని మం డిపడ్డారు. దేశంలో, రాష్ట్రలో నిరుద్యోగం పెరిగి పోతున్నా మాకేం పట్టదన్నట్టు విభజించు పాలించు రాజకీయాలు చేస్తూ దేశ,రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపు




తున్నా యన్నారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులను చూస్తుంటే జిల్లా అభివృద్ధి కోసం ఎక్కడ పనిచేసినట్టు కనబడటం లేద న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు వచ్చే 2026 సంవత్సరం లోపు గుడిహత్నూర్ మండలం అభివృద్ధి చేస్తూనే, జిల్లాలో మూత పడ్డ సిమెంట్ ఇండస్ట్రీ ని తెరిపించి జిల్లా లో ఎయిర్ పోర్ట్, టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసి, ఆదిలాబాద్ నుండి అర్మూర్ వరకు రైల్వే లైన్ కనెక్టి విటీ ఇచ్చి, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ప్రకటించాలని, కేంద్ర ప్రభుత్వం దేశంలో తీసుకొచ్చిన 11 ఖా రీడార్ ఇండస్ట్రీని తీసుక రాక పోతే సిపిఐ మండల, జిల్లా మహాసభలు నిర్వహించు కొని జిల్లా ప్రజలందరిని ఏక తాటి పైకి తీసుకోచ్చి పెద్ద ఎత్తున ఉ ద్యమాలు చేపడుతామని కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వలను హెచ్చ రించారు.

**నూతన కార్యవర్గం**

సిపిఐ పార్టీ గుడిహత్నూర్ మండల నూతన కార్యవర్గం ను 11 మంది తో ఎన్నుకున్నా రు.మండల కార్యదర్శి గా ఎస్ కె ఉస్మాన్, సహాయ కార్యదర్శిగా ఎస్. నరేష్, 9 మంది కార్య వర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# బాసరలో మహా అన్నదానం

**అమ్మవారికి పుట్టింటి పట్టుచీర**



**బాసర జూన్ 27 (ప్రజాజ్యోతి):** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో రైతుల, గ్రామస్తుల ప్రత్యేక పూజలు. రైతులు సాగు చేసే సమయం లో మొదట్లో ప్రతి యేటా పూజలు, గత వంద సంవత్సరాల నుండి అనవాయితిగా వస్తున్న స్థానికుల సంప్రదా యం ఉదయం అభిషేక పూజ లో సరస్వతి, మహాకాలి, లక్ష్మి అమ్మవార్లకు పుట్టింటి పట్టు చీరను, వేద వ్యాస మహర్షికి పట్టు పంచలను భక్తి శ్రద్ధ లతో సమర్పించిన గ్రామస్తులు మధ్యాహ్నం హారతి తర్వాత ముగ్గురమ్మలతో పాటు వేద వ్యాస మహర్షికి మహా నైవేద్యం అనంతరం ఆలయ ప్రాంగణంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో మహా అన్నదానం (ఊరి బండారా) గ్రామస్తుల ఆధ్వర్యంలో జరిపారు. అశేష సంఖ్యలో పాల్గొన్న భక్తులు గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించే బండారా లో మహా ప్రసాదాన్ని స్వీకరిస్తే ఎన్నో రకాల రోగాలు కూడా నయం అవుతాయని గ్రామస్తుల ప్రగాఢ నమ్మకం.



# ఆదిలాబాద్ రిమ్స్‌లో నాణ్య మైన వైద్య సేవలు

- రెండవ రోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన
- మావల పార్కుతో పాటు జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చే స్తాం
- ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు
- పలు కార్యక్ర మాల్లో పాల్గొన్న బోరంచు శ్రీ కాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి జిల్లాలోనే అతిపెద్ద ఆసుపత్రి అయిన రిమ్స్ లో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలంగా ణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృ తిక ఎక్సైజ్ శాఖ, ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృ తిక శాఖ మంత్రి, ఆది లాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా పర్య టన రెండవ రోజు బిజీ బిజీగా సాగింది. మంత్రి పర్యటనలో వారివెంట తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పా ల్గొన్నారు. ముందుగా జిల్లా కేం ద్రంలోని రిమ్స్ ఆసుపత్రిని మంత్రి సందర్శిం చారు. అక్కడ రోగులకు అందుతున్న వైద్య సే వలు, పారిశుధ్యం, డాక్టర్ల వివ రాలను, అందుతున్న సేవలపై రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ ను వివరాలను అడిగి తెలుసు కున్నారు. వచ్చే ప్రతీ రోగికి నా ణ్యమైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులపై అప్రమ త్తంగా ఉండాలని సూచించా రు. అనంతరం జిల్లా కేంద్రంలో ని అంబేద్కర్ చౌరస్తాలో వీధి వ్యాపారుల సమస్యలని అడిగి తెలుసుకున్నారు. వెంటనే అ టు ట్రాఫిక్ కు ఇబ్బంది కలగ కుండా, ఇటు వీధివ్యాపారులు తమ జీవనోపాధి కోల్పోకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ , ము న్సిపల్ చైర్మన్ రాజు లను మంత్రి ఆదేశించారు. అనంతరం మావల పార్కును సందర్శించి సహజ సిద్ధమైన చెరువును అ భివృద్ధి చేసేలా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అడవుల జిల్లా ఆదిలాబాద్ జిల్లాలో టూరిజం కేంద్రా లని గుర్తించి వాటి అభివృద్ధికి ప్ర త్యేక నిధులు కేటాయించేలా కృషిచేస్తానని మంత్రి హామీ ఇ చ్చారు. జిల్లాలో పర్యాటకానికి సంబంధించి, జలపాతాలు, పార్కుల అభివృద్ధికి తగు నివే దిక తయారు చేయాలని ఆది లాబాద్ డిఎఫ్ఓ ప్రశాంత్ బా జీరావు పాటిల్ కు సూచించా రు. ఇక్కడి ప్రాంతం పర్యాట కంగా అభి వృద్ధి చెందితే రాష్ట్రం నుండే కాకుండా దేశ న లు మూలలనుండి పర్యాటకులు ఇక్కడికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. మంత్రితో ఎమ్మెల్సీ దండే విట్టల్, ఎమ్మె ల్యే పాయల్ శంకర్, ఎంపీ గోడం నగేష్, డిఎస్పీ జీవన్ రెడ్డి, మాజీ మంత్రి వేణు గోపాలా చారి, ఆసిఫా బాద్, సిర్పూర్, ఆదిలాబాద్ ఇంచార్జ్ లు శ్యాం నాయక్, రావి శ్రీనివాస్, కంది శ్రీనివాస్ రెడ్డి లు, సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి, మావల మండల



అధ్యక్షులు ధర్మ పు రి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎం పీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, అక్ష య్, రేండ్ల రాజన్న, దినేష్, స మీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

# మందమర్రి ఏరియాను సందర్శించిన అధికారులు



**మందమర్రి , జూన్ 27 ( ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియాను శుక్రవారం జి.యం క్వాలిటీ బిపిఏ రీజియన్ సుశాంత్ సాహూ, జిఎం సోలార్ కార్పొరేట్ జానకిరామ్ లు వేరువేరుగా సందర్శించారు. ఏరియా జి.ఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ వేదికగా జి.ఎం జి.దేవేందర్ ఏర్పాటు చేసిన సమావేశంలో జి.యం క్వాలిటీ బిపిఏ రీజియన్ సుశాంత్ సాహూ, సోలార్ కార్పొరేట్ జిఎం జానకిరామ్ లను శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిఎం దేవేందర్ మాట్లాడుతూ 30వ తేదీన పదవి విరమణ పొందబోతున్న ఇరువురు అధికారులు వేరువేరుగా మందమర్రి ఏరియాకు వచ్చిన నేపథ్యంలో సన్మానించినట్లు తెలిపారు. ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యం అని అన్నారు, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి జీవనం సాగాలని జిఎం దేవేందర్ అన్నారు. చాలా అనుభవం కలిగిన అధికారుల సేవలను అయిన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఎస్.ఇ ఐ.ఇ.డి కె.కిరణ్ కుమార్, డీ.జీ.ఎం ఎఫ్ & ఎ ఆర్ వి ఎస్ ఆర్ కె ప్రసాద్, పర్చేస్ అధికారి బాబు, మరియు మందమర్రి ఏరియా సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్బందులు పెట్టే ఇందిరమ్మ కమిటీలపై చర్య తీసుకోండి

**జిల్లా సమీక్ష సమావేశంలో ఇంచార్జ్ మంత్రిని కోరిన ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తే ప్రభు త్వ విధా నాలకు వ్యతిరేకంగా ఇందిరమ్మ కమిటీలు వ్యవహ రిస్తున్నాయని, ఇబ్బందులు పెట్టే ఇంది రమ్మ కమిటీ మెంబర్ల పై తక్షణమే చర్య తీసుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును కోరా రు. అర్హులైన వారికి ఇళ్లు మం జూరు చేస్తే అడ్డుకోవడమేంటని ప్రశ్నిం చారు. కొందరు ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ఇళ్లు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయని, అటువంటి వారిపై నిఘా ఉంచాలన్నారు. అదేవిధంగా వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో ఇబ్బందులు ఉన్నచో ట్ల, మొరంరోడ్లకు ప్రభుత్వం నిధులు మం జూరు చేయాలని, తక్షణమే పనులు చేపట్టాలని కోరారు. దీంతోపాటు నియోజ కవర్గానికి చెందిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసు కువచ్చారు.



# రాష్ట్ర ప్రభుత్వం లక్క సేకరణకు మార్కెటింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి

**మంత్రి ని కలిసిన చించుఘాట్ రైతులు**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో అనేక మంది ఆదివాసి గిరిజనులు కు ఉపాధినిస్తున్న లక్క సేకరణకు కావలసిన మార్కెటింగ్ ఏర్పా టు చేయాలని చించుగాట్ రై తులు విజ్ఞప్తి చేశారు. శుక్ర వారం హరితవనం మావల మం డలంలో చించుఘాట్ గ్రామ రైతులు లక్క సేకరణ, అంటు కట్టడం గురించి తెలంగాణ సాంస్కృతిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకి వినతి పత్రం ఇచ్చారు. లక్క వల్ల ప్రయోజనాలు,ఆర్థిక అభివృద్ధి గురించి అటవీశాఖ అదిలాబాద్ డి.ఎఫ్.ఓ తో మా ట్లాడి తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం లక్క సేకరణ మార్కెటింగ్ కేంద్రంగా ఏర్పాటు చేసి కొనుగో లు చేయాలని డిమాండ్ చేశా రు. ఈ సందర్భంగా కొమర రా జు పటేల్ మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం లక్క శిక్ష ణ కేంద్రాన్ని మంజూరు చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీ గోడం గోడంనగేష్ స్థానిక ఎమ్మెల్యే పాయల్ శం కర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆత్రం పరుశురాం కొమర భీమ్ రావు, కుమర అశోక్, సాయి కుమార్, నవీన్ తదిత రులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు

- ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరిగిందది.
- జిల్లాలో రైతు భరోసా పథకం 100 శాతం అమలైంది
- మంత్రి జూపల్లి కృష్ణారావు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్27 ( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ పథకాల లబ్ధి అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రికి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరిగిందని, దశలవారీగా ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలో రైతు భరోసా పథకం 100 శాతం అమలైందని వెల్లడించారు. అలాగే, పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ పాలన మరింత పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేయనున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని ప్రభుత్వ పథకాలను అర్హులైన పేద ప్రజలందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని పథకాలు పారదర్శకంగా ప్రజలకు అందిస్తున్నామన్నారు. జిల్లాలో వికలాంగుల సౌకర్యార్థం అలిమ్కో సంస్థ ద్వారా రూ. 1.21 కోట్లు విలువ చేసే ఉపకరణాలను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు చేపట్టిన బడిబాట కార్యక్రమం ద్వారా ఈ విద్యా సంవత్సరంలో 2632 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా చేరారు. వర్షాకాలం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మొత్తం 1,62,414 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ప్రజల భూ సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభాజాతి చట్టం అమలులో భాగంగా గ్రామ రెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వన మహోత్సవం సందర్భంగా దాదాపు 65 లక్షల మొక్కల నాటేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. అలాగే మహిళా సంఘాలకు రూ. 133 కోట్ల రుణాల చెక్ ను అందజేశారు. డ్రగ్స్, వైద్య ఆరోగ్యశాఖ పోస్టర్లను ఆవిష్కరించారు. అలాగే దివ్యాంగులకు ట్రై సైకిళ్లు మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు కలిసి పంపిణీ చేశారు. అంతకుముందు కలెక్టరేట్ ప్రాంగణం లో ఫుడ్ వెస్టేజ్ కంపోస్టింగ్ యంత్రాన్ని రిబ్బన్ కత్తిరించి మంత్రి ప్రారంభించారు. ఈ సమావేశంలో నిర్మల్ ముధోల్ ఖానాపూర్ ల శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్




కుమార్, ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

---

## నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం

*ఇచ్చోడ మండలంలో గత16 న ఇద్దరిపై కేసు నమోదు*

*పరారీలో ఉన్న వ్యక్తి సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పట్టుకొని రిమాండ్*

*అమాయక ప్రజలు రైతులే టార్గెట్‌గా విత్తనాల అమ్ముతున్న వ్యక్తులు*

*ఇచ్చోడ సీఐ బండారి రాజు*



**ఇచ్చోడ రూరల్, జూన్ 27, (ప్రజాజ్యోతి):** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ ఆదేశాల మేరకు నకిలీ విత్త నాలపై ఉక్కుపాదం మోపు తున్నట్లు ఇచ్చోడ సీఐ బండారి రాజు తెలిపారు.నకిలీ విత్త నాలను జిల్లాలో పూర్తిగా అరిక ట్టేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేర కు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పడి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తుందని, అందులో భా గంగా గత 16న ఇచ్చోడ మండలంలోని దాబా బి గ్రామంలో తనిఖీలు నిర్వహించగా నరవాటే ఈశ్వర్ దాబా బి గ్రామం, అను వ్యక్తిని పట్టు కొగా అతని వద్ద 20 బ్యాగ్స్ పింక్ బాండ్ 5జి నకిలీ విత్త నాలు దొరి కాయని సిఐ వివరించారు. విచారణలో తను పిప్పల్వార్ సునిల్ / ఆదిలాబాద్ వద్ద తీసుకు న్నానని తాను ఇలాగే అమాయక రైతు లకు నకిలీ విత్తనాలు అమ్ము తాడని తెలపగా వారి ఇరువు రి పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అయితే ఫరారీలో ఉన్నటువంటి పిప్ప ల్వార్ సునీల్‌ను ఆదిలాబాద్ జిల్లా సాంకేతిక శాఖ నిపుణులు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ గోపికృష్ణ సూచనల మేరకు ఇ చ్చోడ ఎస్సై వి పురుషోత్తం, హైదరాబాద్ కి పోలీస్ టీం ను పంపి అట్టి వ్యక్తిని పట్టుకొని శుక్రవారం రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఇచ్చోడ సీఐ బి.రాజు తెలిపారు. రైతులు ఎవరు నకిలీ విత్తనాలు, లూజ్ విత్తనాలు కొనకుండా ఉండాలని, ఎలాంటి అనుమానం ఉన్న జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్ర దించవచ్చని ఉట్నూరు ఏ ఎస్ పి కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. ఇచ్చో డ సిఐ బి రాజు, ఇచ్చోడ ఎస్సై వి పురుషోత్తం, పోలీసు సి బ్బంది, హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్, కానిస్టేబుల్ భూ మేష్, విష్ణు, బాలాజీ పాల్గొన్నారు.

---

## అమర వీరుల స్తూపానికి నివాళులు అర్పించిన మంత్రి

**ఖానాపూర్ జూన్ 27(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజక వర్గంలోని ఇంద్రవెల్లి మండల కేంద్రంలోగల అమర వీరుల స్తూపానికి రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమర వీరుల స్తూపం వద్ద మొక్కలను నాటారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. నాడు కాంగ్రేస్ పార్టీ మాటిచ్చి నేడు ఇచ్చిన మాట ప్రకారం అమర వీరుల స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతూ స్మృతి వనం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గంతే విటల్ మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి , జిల్లా కలెక్టర్,ఎస్పీ, ఐటిడిఏ పిఓ, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



---

## కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలి



**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**భీంపూర్ మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ**

**సవారీ బంగ్లా షెడ్డు నిర్మాణాని కి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజా జ్యోతి):** ఎన్నికల ముందు సీఎం రేవం త్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కళ్యాణ లక్ష్మి ఆర్థిక స హాయం చెక్కుల తోపాటు తులం బంగారం ఇచ్చి పేదలకు న్యాయం చేయాలని బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ డిమాం డ్ చేశారు.భీంపూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో ఏర్పా టు చేసిన చెక్కుల పంపిణీ కా ర్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయి మండలంలోని ఆ యా గ్రామాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు రూ. 1,0 0,116/- చొప్పున 32, 03, 71 2/- రూపాయలను అందజేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి లక్ష చెక్కుతో పా టు హామీ ఇచ్చిన విధంగా కాం గ్రెస్ ప్రభుత్వం తులం బంగారం కూడా అందజేయాలని డిమాం డ్ చేశారు. అనంతరం మండ ల కేంద్రంలో సవారీ బంగ్లా వద్ద షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభి మానులు పాల్గొన్నారు.



## మారుమూల గ్రామ ప్రజలకు వైద్య సేవలందించేందుకే

# 13 కోట్ల 70 లక్షలతో ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ





### జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఖానాపూర్ జూన్ 27 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఎక్సైజ్ పర్యాటకశాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని 13.70 కోట్లతో నిర్మించనున్న అప్గ్రేడింగ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్సీ దండే విట్టల్,జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఎ పిఓ కుష్బూ గుప్తాలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ఏజెన్సీ ప్రాంతంలోనీ మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యం అందాలనే లక్ష్యంతో ఉట్నూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిని కమ్యూనిటీ ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయడం జరుగుతుందని అన్నారు.పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.వైద్యులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన వైద్యాన్ని అందించేందుకు కృషి చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఇంచార్జ్ ఆదిలాబాద్ జిల్లా మంత్రిగా ఉన్నప్పుడు ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో టి–హబ్ ను ప్రారంభించామని తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ఎంపీ సోయం బాపురావు, అధికారులు,వైద్య సిబ్బంది, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన

### జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి , ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు



**ఖానాపూర్ జూన్ 27 (ప్రజాజ్యోతి ) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ లొ ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన ఉట్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం కుటుంబ సభ్యులను జిల్లా ఇంచార్జి మంత్రిజూపల్లి కృష్ణారావు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఎమ్మెల్సీ దండే విట్టల్ శుక్రవారం పరామర్శించారు.మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.అబ్దుల్ ఖయ్యూం కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు.పార్టీ కోసం అహర్ని శలు కృషి చేశారని, సేవలు చిరస్మరణీయమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఓ గొప్ప నాయకుడిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో పరిశుభ్రత పాటించాలి

### గోసం పల్లెలో మొక్కలు పంపిణీ




**ఖానాపూర్ జూన్ 27( ప్రజా జ్యోతి) :** పల్లె గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలని వర్షాకాలన్ని గుర్తించి ఎప్పటికప్పుడు మీరు నిలవకుండా చూసుకోవాలని ఖానాపూర్ మండల పరిషత్అభివృద్ధి అధికారి సునీత తెలిపారు ఫ్రైడే డ్రై డే లో భాగంగా మండలంలోని గోసంపల్లె గ్రామాన్ని ఎంపీడీఓ సునీతతో పాటు మండల పంచాయతీ అధికారి చిక్యాల రత్నాకర్ రావు ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొని మొక్కలు నాటారు అనంతరం గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేశారు.

## కొండంత అండ కొండ రాములు



**మందమర్రి , జూన్ 27 (ప్రజాజ్యోతి) :** మందమర్రి పట్టణ బీఆర్ ఎస్ పార్టీ శ్రీపతి నగర్ 15వ వార్డు పార్టీ సీనియర్ నాయకులు కొండ రాములు అనారోగ్యంతో శుక్రవారం కన్నుమూసారు. పట్టణం లోని రాములు స్వగృహం వద్ద రాములు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జంగిల్ రవీందర్, కార్మిక సంఘం నాయకులు మేడిపల్లి సంపత్, కొంగల తిరుపతి రెడ్డి, మద్ది శంకర్, బర్ల సదానందం, బట్టు రాజ్ కుమార్, భూపెల్లి కనకయ్య, రామసాని శేఖర్. ఈ సందర్భంగా జంగిల్ రవీందర్, మేడిపల్లి సంపత్‌లు మాట్లాడుతూ భారత్ రాష్ట్ర సమితి పార్టీకి శ్రీపతి నగర్‌లో కొండంత అండగా కొండ రాములు ఉన్నారని రాములు మృతి తమ పార్టీకి అలాగే కుల సంఘానికి తీరని లోటని అన్నారు.

## మంత్రితో కలసి రిమ్స్‌ను సందర్శించిన ఎంపి నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంక ర్





**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు శుక్రవారం జిల్లా ఇన్చార్జి మం త్రి జూపల్లి కృష్ణారావు తో కలి సి ప్రభుత్వ వైద్య కళాశాల (రి మ్స్)ను సూపర్ స్పెషాలిటీ ఆ సుపత్రిని సందర్శించి పరిశీలించారు. రిమ్స్ లోని పలు వార్డుల్లో సందర్శించి ఆసుప త్రికి కావలసిన మౌలిక సదు పాయాలను పరిశీలించారు. డాక్టర్లతో మాట్లాడి సమస్యల పై చర్చించారు. వారితో జిల్లా కలెక్టర్ రాజశ్రీ షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, రిమ్స్ డైరె క్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా వై ద్యాధికారి నరెందర్ రాథోడ్, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీవో 49 రద్దు చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి జూపెల్లి కృష్ణా రావు

### మాజీ ఎంపీ సోయం బాపూరావు



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 27, (ప్రజా జ్యోతి):** అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసి గిరిజనులకు తీవ్ర నష్టం కలిగిస్తున్న జీవో 49 ని రద్దు చేసేందుకు ధనవంతు కృషి చేస్తానని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తమకు హామీ ఇచ్చారని ఆది లాబాద్ మాజీ ఎంపీ సోయం బా పూరావు స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కేబి కాంప్లెక్స్‌లో నిర్వహించిన సమావేశంలో మంత్రి జూపెల్లి కృష్ణారావు తో కలిసి మాజీ ఎంపీ సోయం బాపూరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆదివాసులకు నష్టం కలిగే పనులను ప్రభు త్వం ఎప్పటికి చెయ్యదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మా ట్లాడి కొన్ని రోజుల్లోనే జీవో 49 ని రద్దు చేస్తామని అదివా సులకు మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీంతో మాజీ సోయం బాపూరావు ప్రభుత్వానికి, మంత్రి జూపల్లి కృష్ణారావుకి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## అగ్నివీర్ మాక్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోండి



**బోథ్, జూన్ 27 (ప్రజాజ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆది వారం ఉదయం 10 గంటలకు మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ, సోల్జర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో అగ్నివీర్, ఆర్మీ ఉచిత మాక్ టెస్ట్ పరీక్షను నిర్వహిస్తున్నామని మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ఉచిత మాక్ టెస్ట్ బోథ్ నియోజ వర్గం మొత్తం కలిపి మండల కేంద్రం లోనే నిర్వహిస్తున్నామని, నియోజకవర్గంలోని అన్ని మండలల అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరు కావచ్చని తెలిపారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నియోజకవర్గ అభ్యర్థులు వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకుకు మాసం అనిల్ కుమార్ 9533650208, సోల్జర్స్ గ్రూప్ ఫౌండర్ కృష్ణ 9492622956 నెంబర్‌లకి సంప్రదించాలని తెలిపారు. ఈ పరీక్ష ఆఫ్ లైన్‌లో ఉంటుందని పరీక్షకు హాజరయ్యేటప్పుడు బాల్ పాయింట్ పెన్ లు తీసుకొని సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

## అక్రమ దేశిదారు పట్టివేత



**వాంకిడి, జూన్ 27 (ప్రజాజ్యోతి):** మహారాష్ట్ర నుండి అక్రమంగా తరలిస్తున్న దేశీదారు మద్యాన్ని శుక్రవారం వాంకిడి పోలీసులు పట్టుకున్నారు. వాంకిడి ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి బస్ స్టాండ్ వద్ద ఏఎస్సై పోశేట్టి పోలీస్ సిబ్బందితో కలసి వాహనాలు తనిఖీలు చేస్తుండగా మహారాష్ట్ర వైపు నుండి వస్తున్న ఆర్టీసీ బస్సులో తనిఖీ చేయగా అందులో అక్రమంగా తరలిస్తున్న 250 దేశిదారు మద్యం(90 ఎంఎల్ ) సీసాలను గుర్తించి పట్టుకున్నారు. మార్కెట్లో దేశిదారు మద్యం బాటిల్స్ విలువ సుమారు రూ.12,500 విలువ ఉంటుందని తెలిపారు.గడ్చిరోలి జిల్లా సిరోంచకు చెందిన మరగోని కృష్ణమూర్తి గౌడ్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.